RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 124 పేజీలు - 08 బుధవారం 01 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

- సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ
- అభివృద్ధిపై ప్రజలకు అవగాహన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31:** ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల మిగతా2లో...

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి: కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31:** హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20 శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు మిగతా2లో...



## ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

- నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

**తొలి అక్షరం/ఒంటిమిట్ట,మార్చి 31:** ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిగతా2లో...



- కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31 :** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు మిగతా2లో...



## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

- నలుగురు పోలీసులకు గాయాలు

**తొలి అక్షరం/విజయవాడ,మార్చి 31 :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స మిగతా2లో...

## అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

- 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల




**తొలి అక్షరం/గౌహతి,మార్చి 31:** త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా మిగతా2లో...

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

- 8మంది మహిళా భక్తులు మృత్యువాత


2లో

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు

మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత


2లో



## మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

- నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31:** తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ మిగతా2లో...

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

- అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31:** ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం

మిగతా2లో...

# ఏప్రిల్ 2 నుంచి పెద్దఎత్తున గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

(మొదటి పేజీ తరువాయి)

డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు.

కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బు రదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీ ద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

**పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు**

**ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31:** తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.



# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

**తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం**

**మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 31:** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉం టుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం



బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

**తొలి అక్షరం/తిరువనంతపురం,మార్చి 31:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పుర వీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

# చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

# అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.ం

# నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

**తొలి అక్షరం/పాట్నా,మార్చి 31:** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

# మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

# ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

# మాకు సాయం చేయలేదుగా.. ఇక మీ క్రూడ్ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి: ట్రంప్

**తొలి అక్షరం/ఇరాన్, మార్చి 31:**ఇరాన్‌పై దాడుల్లో తమకు సహకరించని దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తన అసంతృప్తిని వెళ్ళగక్కారు. యూఎస్‌కు సహకరించని దేశాలు హోర్ముజ్ జలసంధికి వెళ్లి ముడి చమురును తెచ్చుకోవాలని అన్నారు. అది కుదరకపోతే అమెరికా నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు.'ఇరాన్ విషయంలో యూఎస్‌కు సాయం చేయక చివరకు హోర్ముజ్ జలసంధి నుంచి చమురును తెచ్చుకోలేకపోతున్న బ్రిటన్ వంటి దేశాలకు నేను ఒక సూచన చేస్తున్నాను. మీకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి యూఎస్ నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలి. మా వద్ద అది సమృద్ధిగా ఉంది. రెండోది కాస్త ధైర్యాన్ని కూడగట్టుకుని హోర్ముజ్‌కు వెళ్లి చమురును తెచ్చుకోవాలి. మీ కోసం మీరు పోరాడటాన్ని ఇకపై మీరు నేర్చుకోవాలి. యూఎస్ మీకు ఎల్లప్పుడూ సాయంగా వస్తుందని అనుకోవద్దు. మీరూ మాకు సహాయం చేయలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఇరాన్ దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. కష్టమైన ఈ పనిని మేము పూర్తి చేశాము. ఇక మీ ముడి చమురును మీరే వెళ్లి తెచ్చుకోండి' అని ట్రంప్ పోస్టు పెట్టారు.గల్ఫ్ ఉద్రిక్తతలు మొదలై నెల రోజులు దాటిపోయినా ఇరాన్ ఇప్పటికీ హోర్ముజ్‌పై తన పట్టును సడలించని విషయం తెలిసిందే. ఈ జలసంధి మీదుగా చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్స్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదన్న ఆందోళన వ్యక్తం అవుతోంది.


# ఈ పాపం ఎవరిది?

## రామన్నపేటలో విచ్చలవిడిగా నకిలీ సిగరెట్ల దందా

## అసలు బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరెట్ ప్యాకెట్లు

## పట్టించుకోని సంబంధిత అధికారులు






**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 31:** రామన్నపేట మండలంలో గత కొంతకాలంగా అనుమతి లేని, నాణ్యతలేని నకిలీ సిగరెట్లు విచ్చలవిడిగా మార్కెట్లో చలామణి అవుతున్నాయి.కొన్ని అసాంఘిక శక్తులు అసలు బ్రాండ్ల పేరుతో నకిలీ ప్యాకెట్లను మార్కెట్లోకి తెచ్చి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాయి.ఈ నకిలీ సిగరెట్లలో వాడే పొగాకు మరియు ఇతర రసాయనాలు ప్రమాదకరమైనవి వీటిని తాగడం వల్ల ఊపిరితిత్తులు మరియు ఇతర అవయవాలకు తీవ్ర హాని కలిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా యువత ఈ తక్కువ ధరల నకిలీ ఉత్పత్తులకు ఆకర్షితులై అనారోగ్యాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.ఈ నకిలీ ఉత్పత్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.అసలు సిగరెట్ కాల్చడమే ఆరోగ్యానికి హానికరం అంటే అందులోను నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తుంటే వాటిలో అసలేదో,నకిలీ ఏదో తెలియకుండానే ప్రజలు కొనడం మూలాన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి అక్రమ వ్యాపారాలు అరికట్టడంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మార్కెట్లో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలోని కిరాణా దుకాణాలు మరియు ఇతర విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి నకిలీ సిగరెట్ల విక్రయాలను అరికట్టాలని, అంతేకాకుండా మార్కెట్లో లభించే నకిలీ నిత్యవసర వస్తువులపైన కూడా ఒకసారి దృష్టి పెట్టి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారుల తీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ విజయశాంతికి కృతజ్ఞతలు తెలిపిన జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 31:** ఎమ్మెల్సీ సినీనటి సీనియర్ ఉద్యమకారిణి విజయశాంతి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఉద్యమకారుల ఫోరం శాసనమండలిలో ఉద్యమకారుల అంశాన్ని లేవనెత్తి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారికి న్యాయం చేయాలని ఉద్యమకారుల కోరికలు న్యాయమైనవేనని ఇప్పటివరకు వారికి అన్యాయమే జరిగిందని ఇకనైనా ఈ ప్రభుత్వం సబ్ కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా వారికి న్యాయం చేయాలని గడిచిన రెండు సంవత్సరాల కాలం కళ్ళు మూసి తెరిచే లోపే జరిగి పోయిందని అలనాటి ఉద్యమ నాయకుడిని ఎదిరించిన సీనియర్ ఉద్యమకారిణి విజయశాంతి ప్రభుత్వంలో ఉండి కూడా మన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఉద్యమకారులకు కచ్చితంగా నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని నిక్కచ్చిగా నిలదీసి ఉద్యమకారులకు కొండంత అండగా నిలిచిన మీకు ఎమ్మెల్యేల కు ఎమ్మెల్సీల కు మంత్రులకు ఉద్యమకారుల గౌరవాన్ని కాపాడిన మీకు మా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేసిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు

## కోతుల నివారణకై చర్యలు



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 31:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కోతుల వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో స్పందించిన గ్రామ సర్పంచ్ లి ఇడెం రాధా శ్రీనివాస్ లి తన యొక్క సొంత నిధులతో కోతులను బంధించే బోనులు తయారు చేయించడం జరిగింది. గ్రామంలో కోతులను బంధించడం కోసం మనుషులను పిలిపించి సుమారు 100 కోతులు పట్టించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం కోసం నూతన బోనులు తయారు చేయించడం జరిగిందని గ్రామస్తుల సహకారంతో కోతులను పట్టించి శ్రీశైలం అడవులలో విడిచిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కోతులను బంధించే విషయంలో సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ సెక్రెటరీ మోహన్ ఎడ్ల కృష్ణారెడ్డి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులకు సత్కారం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 31:**వెల్లంకి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విపంచి ఫౌండేషన్ వారు అందించిన ఉచిత స్టడీ మెట్రియల్ వినియోగించుకొని సీట్లు పొందిన విద్యార్థులకు విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశాలు పొందిన విద్యార్థులకు అభినందన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా ఏ ఏ పీ సి చైర్మన్, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఆందోజ్ నాగభూషణం, ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నకిరికంటి సతీష్ పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ గురుకుల ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సత్కారం చేశారు. విపంచి ఫౌండేషన్ అందించిన సహకారానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తాము ఇడెం స్వరూప సేవా సంస్థ ద్వారా పాఠశాలకు గతం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామని భవిష్యత్తులో కొనసాగిస్తూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. గౌరవ సలహాదారు ఆందోజు నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను నిర్మించేది నిర్ణయించేది ప్రాథమిక పాఠశాల లేనని తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముకలైన విద్యార్థులకు తోడ్పాటును అందించే ఉద్దేశంతో తమ తండ్రి అనుముల అంతయ్య స్మారకార్థం ప్రతి సంత్సరం ఉచిత స్టడీ మెటీరియల్ అందించి ప్రోత్సహిస్తున్నామని గత సంవత్సరం కూడా గుండ్రాంపల్లి,బోయగుబ్బ ,వెల్లంకి గ్రామాల 20 మంది విద్యార్థులు ,ఈ సంవత్సరం కూడా గుండ్రాంపల్లి,వెల్లంకి గ్రామాల 11 మంది విద్యార్థులకు మెటీరియల్ అందించగా 11 మంది గురుకులాలలో సీట్లు పొందడం శుభపరిణామం అని భవిష్యత్తులో విద్యార్థులకు సహాయ సహకారాలు ఇదేవిధంగా అందిస్తామని దానిని విద్యార్థులు సరైన విధంగా ఉపయోగించుకోవాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టి సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందముల వెంకటయ్య, కొసనం మాధవి, విద్యా వాలంటరీలు నకరికంటి అశ్విని, వనం రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి పూజా కార్యక్రమం




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 31:** మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానంలో బొడ్రాయి పదో వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ,నవగ్రహ పూజ,మహాన్యాస రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొని,భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటిఉపేంద్ర రవీందర్ రెడ్డి ,ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్,శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ అప్పం రామేశ్వరం,మాజీ ఎంపిటిసి బడుగు రమేష్,పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్లా శ్రీనివాస్,పార్వతీ పరమేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు బలుగూరి లింగస్వామి, కొంగరి జంగయ్య,సింగం నరసింహ, సంగిశెట్టి గణేష్,దంతూరి యాదగిరి, మామిడి చందన,వార్డు సభ్యులు పున్న వెంకటేశం,గాదె యాదయ్య, సంగిశెట్టి మహేష్,గుంటోజు కృష్ణమాచారి,కంకల అర్చన, పగుడాల లక్ష్మి,గాదె శంకరయ్య, జెల్లా సూర్యకళ,నాయకులు అప్పం గోయల్,పున్న అమరేందర్, జెల్ల.శ్రీనాథం,కొంగరి బాలరాజు,ఎలె నరసింహ,జెల్ల లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు అప్పం రాములు,పృథ్వీరాజు, గోపాలచార్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 31:**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా Arrive alive campaign–2026 ను రామన్నపేట మండలం లో గత వారం రోజుల నుండి సీఐ ఎన్ .వెంకటేశ్వర్లు రామన్నపేట ఎస్సై డి. నాగరాజు రామన్నపేట నిర్వహించడం జరిగింది. వాహనదారులకు, ఆటో డ్రైవర్ లకు, ట్రాక్టర్ డ్రైవర్ లకు మరియు రామన్నపేట ట్రావెల్స్ యజమానులకు, రామన్నపేట లో రోడ్ సెఫ్టి గురించి అవగాహనా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహనా కార్యక్రమం లో ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని తప్పకుండ హేల్మంట్ దరించి ఉండాలని అదే విదంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి మరియు ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని ప్రజలకు తెలియజేసినారు, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం త్రాగి వాహనాలను నడపడం ప్రాణంతకం అని ప్రజలకు తెలియజేసినారు, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని మరియు ఏవరైనా ఇచ్చినట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తిసుకోనబడును. రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది వికలాంగులుగా మారుతున్నారని మరెందరో ప్రాణాలు కోల్పోయారని తెలియజేసినారు.

# మైదం చెరువు తండాలో నూతన గృహప్రవేశ వేడుక

● **పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**




**తొలి అక్షరం/ కొడకండ్ల మార్చి 31 :**కొడకండ్ల మండలం మైదం చెరువు తండాలో నిర్వహించిన ఓ నూతన గృహప్రవేశ వేడుకకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు ఆమె ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి సామాన్యుడి కల అయిన సొంత ఇంటిని నిర్మించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. ఇల్లు కేవలం నాలుగు గోడల నిర్మాణం కాదు, అది ఒక కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని, భద్రతను ఇచ్చే దేవాలయం. ఈ నూతన గృహం ఆ కుటుంబంలో సుఖసంతోషాలను, సుస్థిరమైన ప్రగతిని నింపాలని కోరుకుంటున్నాను అని ఆమె ఆకాంక్షించారు.కార్యక్రమంలో భాగంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కష్టసుఖాల్లో తోడుండటమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనలోనూ, ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరవేయడంలోనూ నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు, యువత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా ఎంపికైన భూక్య సంగీత



**తొలి అక్షరం/నర్సింహులపేట, మార్చి 31 :** భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింహులపేట మండలం గ్యామతండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా సంగీత ఎంపికైనట్లు సోమవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు ప్రకటించిన జాబితాలో తన పేరును ఖరారు చేసి బాధ్యతలు అప్పజెప్పినట్లు భూక్య సంగీత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన పేరును ప్రతిపాదించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## అంగన్వాడీ కేంద్ర అధికారులను కలిసిన సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి31:** ఫరూక్ నగర్ మండలం గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ లోని గిరాయ గుట్ట తండా, నాగర్ల గడ్డ తండాలలోనీ రెండు తండలలో తల్లి – శిశువులు ఇద్దరి సంక్షేమం కోసం గర్భం దాల్చిన తల్లి శిశువులు ఇద్దరి ఎదుగుదల కోసం అలాగే రెండు తండాలలోని శిశువుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రెండు తండలలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని సంబంధిత అధికారులు ఉదయ మేడం, విజయ లక్ష్మి గార్లకు వినతి పత్రాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్,ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాజు, మౌనిక రమేష్, సరిత కిషన్ అంగన్వాడీ టీచర్ లు లక్ష్మమ్మ, కవిత సీనియర్ నాయకులు బాల్ రామ్, పరమేశ్, జగన్, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు శ్రీధర్ వర్మ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 31:** యువత సమస్యలపై ధైర్యంగా నిలబడాలని, సిద్ధాంతం కోసం తెగించి పోరాడే తత్వం అలవర్చుకోవాలని పిలుపునిస్తూ ముందుకు సాగుతున్న యువ నేత మారాజు శ్రీధర్ వర్మ అన్న ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. న్యాయం కోసం నిలబడే యువతే సమాజాన్ని మార్చగలదని విశ్వసిస్తూ, యువశక్తిని నవ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా తీర్చిదిద్దాలని ఆయన సందేశం ఇస్తున్నారు.బీసీ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే దృఢ సంకల్పంతో నిరంతరం కృషి చేస్తూ... యువతలో చైతన్యం రగిలించే నాయకుడిగా నిలుస్తున్నారు. సమాజ సేవనే లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ...యువతకు స్ఫూర్తిగా మారారు.తన సంపాదనలో అధిక భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియో గిస్తూ మానవత్వాన్ని చాటుతున్న శ్రీధర్ వర్మ అన్న, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను ప్రతిబిం బిస్తున్నారు.అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ నిస్వార్థ సేవకు డిగా ఎన్నో సేవలు అందిస్తున్నారు.యువతలో సేవాభా వాన్ని పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మార్గ దర్శకుడిగా నిలుస్తున్నారు.సామాజిక స్పృహతో, చురుకైన నాయ కత్వంతో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధిగా గుర్తింపు పొందిన ఆయన, సమాజ హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తున్నారు.ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడి ఆశీ స్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, రాజకీయ రంగంలోనూ విశేష సేవలు అందించాలని ఆకాంక్షి స్తూ.. శ్రీధర్ వర్మ అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

## హెచ్.సి.ఏ కార్యదర్శిగా ఎన్నికైన జీవన్ రెడ్డిని సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 31:** హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన మన్నే జీవన్ రెడ్డి ని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సన్మానించారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎంపిక పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**బడ్జెట్‌లో నిధుల కోత....**

**ఏజెన్సీ మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి....**

**PHC సెంటర్‌ను 50 పడకలుగా మార్చాలి...**

**తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**



**తొలి అక్షరం/ఏన్కూర్ మార్చి 31:** తెలంగాణ గిరిజన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం భూక్యా లక్కా నాయక్ అధ్యక్షత జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రస్తావించారు.జిల్లాలో సుమారు 4 లక్షల మంది గిరిజనులు ఉన్నప్పటికీ, వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఖమ్మంలో ఐటిడిఎను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం మరియు వైరా నియోజకవర్గ కేంద్రాల్లో మంజూరైన గిరిజన భవనాల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద గిరిజన విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రుణాలను విడుదల చేయాలని కోరారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కోసం ఖమ్మంలో ప్రత్యేక ఎంప్లాయిమెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏజెన్సీ మండలాల అభివృద్ధికి బడ్జెట్లో నిధులు తగిన స్థాయిలో కేటాయించలేదని విమర్శించారు. బడ్జెట్లో ఏజెన్సీ మండల అభివృద్ధి కోసం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఏన్కూర్ ప్రాథమిక వైద్యశాలను యాభై పడకల ఆసుపత్రి( కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా) మార్చి అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ట్రైకార్ కింద పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే విడుదల చేయాలని, వివిధ గ్రామాల్లో గిరిజనులు పేదలు 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసైన్ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనుల సంక్షేమానికి మరింత నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, బానోత్ గోపి కృష్ణ, బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన సంఘం పోరాటాలను మరింత బలోపేతం చేస్తుందని నాయకులు తెలిపారు.

# కడగుట్ట తండాలో వైభవంగా దుర్గమ్మ పండుగ

**• పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 31 :** మండల పరిధిలోని కడగుట్ట తండాలో మంగళవారం దుర్గమ్మ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామస్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలకగా, ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని కొనియాడారు. లోకకళ్యాణం కోసం, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ, గ్రామ సమస్యల పరిష్కారానికి మరియు అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడంలో తండా వాసులు చూపుతున్న ఉత్సాహం అభినందనీయం. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిని అవుతాను అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాకతో తండాలో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా నెలకొంది.

# మలక్ పేట్ యశోదలో అరుదైన ఓపెన్ బ్రెయిన్ శస్త్ర చికిత్స




**మెదడు శస్త్ర చికిత్స విజయవంతం**

**వరంగల్ రోగి ప్రాణాలు కాపాడిన న్యూరో సర్జన్లు**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అకస్మాత్తుగా వచ్చే తీవ్రమైన తలనొప్పి చాలా సార్లు సాధారణ సమస్యగా భావిస్తామని కానీ కొన్ని సందర్భాల్లో అదే తలనొప్పి మెదడులో దాగి ఉన్న ప్రాణాంతకమైన సమస్యకు సంకేతంగా ఉంటుందని యశోద హాస్పిటల్ మల్కపేట్ కన్సల్టెన్సీ న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ అన్నారు.హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకస్మాత్తుగా తీవ్ర తలనొప్పితో ఇబ్బంది పడుతున్న ఒక వ్యక్తిని డిసెంబర్ 5న యశోద హాస్పిటల్ కు తీసుకురాగా వెంటనే సిటీ స్కాన్ చేయగా మెదడులో రక్తస్రావం ఉన్నట్లు తేలిందని,ఇది అత్యంత ప్రాణపాయకర పరిస్థితి అని తదుపరి పరీక్షల్లో మెదడులోనే రక్తనాళం లో పెద్ద బ్రెయిన్ న్యూరోరిజం ఉన్నట్లు గుర్తించామని అన్నారు.ఈ అన్యోరిజం మెదడుకు పెద్ద భాగానికి రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళంపై ఉండడంతో పాటు దాని నుంచి కీలకమైన చిన్న రక్తనాళాలు బయటకు వస్తుండడంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు.అందుకు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటి బ్రెయిన్ అన్యురిజం మెదడులోని రక్తనాళం బలహీనమైన బెలూన్ల ఉబ్బి ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉందని,బ్రెయిన్ అన్యురిజం పగిలినప్పుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుందని ఇది క్షణాల్లోనే స్ట్రోక్,శాశ్వత నర సంబంధిత లోపాలు కోమా,మరణానికి దారి తీయవచ్చునని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా మెదడు స్కాన్లు చేయడం ఖచ్చితమైన నిర్ధారణకు రావడం వెంటనే సరి అయిన శస్త్ర చికిత్స చేయడం అత్యంత కీలకమని సూచించారు.ఈ అత్యవసర పరిస్థితుల్లో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేటలోని న్యూరో సర్జరీ వైద్య బృందం సకాలంలో స్పందించి కీలక నిర్ణయాలు తీసుకుందని తక్షణమే నిర్ధారణ చేసి అత్యవసర ఓపెన్ బ్రెయిన్ శస్త్ర చికిత్స చేసి బ్రెయిన్ అన్యురిజంతో బాధపడుతున్న రోగి ప్రాణాలు కాపాడామని వైద్య బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో మలకపేట యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదుర శ్రీనివాస్ సీనియర్ మేనేజర్ ఏ వాసు కిరణ్ రెడ్డి,మేనేజర్ రంగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ఎక్స్‌ప్లోరా ది నాలెడ్జ్ ఒలింపియాడ్ అవార్డుల ప్రదానోత్సవం




**తొలి అక్షరం/షాద్‌నగర్, మార్చి 31:** “ఎక్స్‌ప్లోరా ది నాలెడ్జ్ ఒలింపియాడ్” వార్షిక అవార్డు ప్రదానోత్సవం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రవీంద్ర భారతి కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ పరిధిలోని ది మాస్టర్‌మైండ్స్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రజ్వల ని విశేషంగా సత్కరించారు.విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను ది మాస్టర్‌మైండ్స్ స్కూల్ చైర్మన్ రాజా సంగాని మరియు మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా జాతీయ అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని, వైస్ ప్రిన్సిపాల్ ప్రజ్వల విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ ఒలింపియాడ్ పోటీల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పోటీ భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ది మాస్టర్‌మైండ్స్ స్కూల్, షాద్‌నగర్ విద్యార్థులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు.**విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:** ఆర్. తేజశ్రీ (గ్రేడ్ 5) ర్యాంక్ 1మాస్టర్ పవన్ (గ్రేడ్ 8) ర్యాంక్ 1సిద్ధ్విక్ రెడ్డి (గ్రేడ్ 3) ర్యాంక్ 2జె. నిశాంత్ కుమార్ (గ్రేడ్ 7) ర్యాంక్ 2ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# దంతాలపల్లిలో రైతును ఢీ కొట్టిన బైక్

**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 31:** దంతాలపల్లి లో మంగళవారం ఉదయం ప్రమాదం జరిగింది పొలానికి కాలినడకన వెళ్తున్న కోరేపల్లి చిత్రయ్య అనే రైతును బైక్ పై వచ్చిన ఇద్దరు యువకులు వేగంగా ఢీకొట్టారు ఈ ఘటనలో చిత్రయ్య కిందపడి గాయపడ్డారు ప్రమాదం చేసిన యువకులు రైతును పట్టించుకోకుండా అక్కడినుంచి పారిపోయారు ఈ దృశ్యాన్ని స్థానిక సిసి ఫుటేజీలో నిక్కిసమయ్యారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు



# మహిళలకు ఎంతో ప్రయోజనం మహాలక్ష్మి పథకం

**• హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది.ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు ₹10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు.మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని,అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు,బహుమతులతో సత్కరించారు.వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య,స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య,వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి,స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా,ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణి ని





సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్,డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్,వరంగల్ వన్ డిపో మేనేజర్ పుష్పాల అర్పిత,సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక,ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# సివిల్ రైట్స్ డే పేరుతో నిర్లక్ష్యం

**11:30 అయినా అధికారుల జాడే లేదు.. ఖాళీ కుర్చీలతో కార్యక్రమం**

**గ్రామ ప్రజలకు సమాచారం లేకపోవడంపై ఆగ్రహం**

**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 31:** నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామంలో సివిల్ రైట్స్ డే అమలు విషయంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడింది. నిర్ణయించిన సమయం 11:30 దాటిపోయినా ఒక్క అధికారి కూడా కార్యక్రమానికి హాజరు కాకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కార్యక్రమ స్థలంలో ఖాళీ కుర్చీలు మాత్రమే కనిపించడంతో ఇది ప్రజల్లో తీవ్ర



అసంతృప్తిని రేకెత్తించింది.గ్రామ ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం వల్ల ఎవరికీ ఈ కార్యక్రమంపై అవగాహన లేకపోవడం గమనార్హం. ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించాల్సిన రోజునే, అధికారులే తమ బాధ్యతను విస్మరించడం విమర్శలకు తావిచ్చింది. “ఖాళీ కుర్చీలకే అవగాహన కల్పిస్తున్నారా?” అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సివిల్ రైట్స్ డే ముఖ్య ఉద్దేశాలు అయిన సమానత్వం, వివక్షకు వ్యతిరేకత, ప్రాథమిక హక్కుల రక్షణ, సామాజిక న్యాయం, చట్టం ముందు అందరి సమానత్వం వంటి కీలక అంశాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించకపోవడం తీవ్రంగా విమర్శించబడుతోంది.ఇలాంటి కార్యక్రమాలను నిర్లక్ష్యంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వ అధికారులు సామాజిక వివక్షతను ప్రోత్సహిస్తున్నట్టే అనిపిస్తోందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ రైట్స్ డే వంటి కీలక దినాన్ని ఇలా ఖాళీ కుర్చీల మధ్య జరపడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని వారు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నర్సింహులపేటలో జోరుగా ఇసుక మాఫియా


**రాత్రిళ్లు ట్రాక్టర్లతో రోడ్లపై దండయాత్ర**

**ఆకేరు వాగు దోపిడీపై అధికారుల మౌనం “అనుమతి లేకుండా ఇది సాధ్యమా?” ప్రజల ప్రశ్న**

**పగలురాత్రి తేడా లేకుండా ఇసుక దందా భయాందోళనలో గ్రామాలు**

**సెలెక్టివ్ యాక్షన్ ఆరోపణలు కొందరికి గ్రీన్ సిగ్నల్, కొత్తవారిపై కఠిన చర్యలు**

**జిల్లా అధికారులు దిగిరాకపోతే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ప్రజల హెచ్చరిక**



**తొలి అక్షరం/నర్సింహుల పేట మార్చి 31:** నర్సింహులపేట మండలంలో అక్రమ ఇసుక రవాణా ఇప్పుడు పూర్తిగా నియంత్రణ తప్పిన పరిస్థితికి చేరుకుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆకేరు వాగు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక దోపిడీ రాత్రి వేళల్లో మరింత ఉధృతంగా కొనసాగుతోంది. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు ట్రాక్టర్లు వరుసగా సంచరిస్తూ రోడ్లను దద్దరిల్లిస్తున్నాయి. ఈ పరిస్థితి చూసి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.ప్రజల మాటల్లో చెప్పాలంటే, ఇది సాధారణ అక్రమ రవాణా కాదుడ ఒక విధంగా వ్యవస్థీకృత మాఫియా కార్యకలాపంలా మారిపోయిందని అంటున్నారు. రోజూ ఒకే మార్గాల్లో తిరుగుతున్న ట్రాక్టర్లు ఎవరికి కనిపించవా? లేక కనిపించినా చూడనట్టే నటిస్తున్నారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం, లేదా ఉన్నా అమలు లోపించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వస్తున్నాయి. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు కనిపించకపోవడం అధికారుల పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఇంకా ముఖ్యంగా వినిపిస్తున్న ఆరోపణ ఏమిటంటే కొంతమంది పాత ట్రాక్టర్లకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఇసుక రవాణా చేయడానికి అనుమతి ఇచ్చినట్టుగా వ్యవహరిస్తుండటం. అదే సమయంలో కొత్తగా ఈ రంగంలోకి వచ్చే వారిపై మాత్రం కఠిన చర్యలు తీసుకుంటున్నారట. ఈ సెలెక్టివ్ యాక్షన్ వెనుక కారణాలేమిటి? ఎవరి ఆశీస్సులతో ఈ వ్యవహారం సాగుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి.రాత్రి సమయంలో ట్రాక్టర్లు వేగంగా సంచరించడం వల్ల ప్రమాదాల భయం కూడా పెరుగుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపైకి రావడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొంది. గ్రామీణ రోడ్లు ఇప్పటికే దెబ్బతిన్నాయి. భారీ లోడ్లతో వెళ్లే వాహనాల వల్ల రోడ్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోంది.పర్యావరణ పరంగా కూడా ఈ అక్రమ తవ్వకాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఆకేరు వాగు సహజ ప్రవాహం దెబ్బతింటోంది. భూగర్భ జలాలపై దీని ప్రభావం పడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ అంశాలపై సంబంధిత శాఖలు స్పందించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.“అధికారుల అనుమతి లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఇసుక రవాణా ఎలా జరుగుతుంది?” అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది. కొందరికి మినహాయింపులు, మరికొందరికి కఠిన చర్యలు ఉండటం వల్ల వ్యవస్థపై విశ్వాసం తగ్గిపోతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టకపోతే నర్సింహులపేట మండలంలో “సాండ్ మాఫియా రాజ్యం” మరింత బలపడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే న్యాయం అందరికీ సమానంగా అమలవుతోందా? లేక కొందరికి ప్రత్యేకంగా మారుతోందా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# సొంత ఇంటి కల సాకారం

**• 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ**

**• నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ**

**• 26వ వార్డులో 3 ముగ్గురికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ**



**తొలి అక్షరం/షాద్‌నగర్, మార్చి 31:** పేద ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల ఈరోజుతో తీరిపోయిందని తన వార్డులో 3 ముగ్గురికి మంగళవారం రోజున డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ ఎస్పీ శివ తెలిపారు. నిరుపేదలకు ఇళ్లను పంపిణీ చేసినట్లు ఎస్పి శివ పేర్కొన్నారు. ఈరోజు 3 ముగ్గురికి ఇళ్లకు సంబంధించిన పట్టాలను అందజేసినట్లు తెలిపారు.లబ్ధిదారుల వివరాలను ఎస్పీ శివ మీడియాకు విడుదల చేశారు. ఎనుముల మల్లిక, గంగిశెట్టి పార్వతమ్మ, మినుగుల అభిలాష్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసినట్లు తెలిపారు.


## షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 31:** షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీపం మల్లేష్ ముదిరాజ్ వర్మ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన దీపం మల్లేష్, రాష్ట్ర స్థాయిలో క్రీడా ప్రతిభావంతుడిగా, బీసీ సంఘాల్లో ముదిరాజ్ సమస్యల పరిష్కారకుడిగా శ్రీధర్ వర్మ ముదిరాజు యువతకు ఆదర్శమని అభినందించారు. “ఎక్కడైనా సమస్యలు వచ్చినా నేనున్నాను“ అంటూ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి పోస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు కస్తూరి యాదయ్య, ధనరాజ్, కస్తూరి మల్లేష్, కృష్ణ ముదిరాజ్‌లు, తాలూకా నాయకులు చల్ల భరత్, శివప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొని శాలువా బొకేలు అందించారు.

# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

**- ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకుల పంపిణీ**



**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 31 :** ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ పాల్గొన్నారు.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు ట్మ్రలకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే



విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

## హర్మ్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

- ఇక్కడి నుంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్
- ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్



**టెహ్రాన్,31:** చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మ్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మ్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మ్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మ్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

## నిజామాబాద్ జిల్లాలో
# అకాల వర్షం



### తడిసి ముద్దయిన వరి, పసుపు పంటలు

**నిజామాబాద్,మార్చి31**: జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలుస్తోంది. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. చేతికి వచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోటగిరి, పోతంగల్, బోధన్, ఎడపల్లి ధర్పల్లి, సిరికొండ మండలాల్లో కోతకు వచ్చిన వరి నేల వాలింది. జుక్కల్, బిచ్కుంద నిజాంసాగర్ మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అకాల వానలు పసుపు రైతులను ఇబ్బందికి గురిచేసింది. పసుపు అమ్మేందుకు వచ్చిన రైతులకు నష్టం వాటిల్లింది. ఒకట్రెండు రోజుల్లో పసుపును అమ్మేందుకు రైతులు సిద్ధమవుతుండగా పసుపు కుప్పలు వరద నీళ్లలో మునిగిపోయాయి. ఇదిలావుంటే ఇంకా కొన్నిచోట్ల పంటలు కోతకు రాలేదు. విద్యుత్ సరఫరా సరిగా ఉండడం లేదని పలువురు రైతులు వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. ఒకవైపు రాత్రిపూట కరెంట్ సరఫరా చేస్తుండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరో వైపు పగటిపూట లో వోల్టేజీ కారణంగా ప్రజలు సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఎండలు ముదిరిన తరుణంలో నిరంతర కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. గతంలో సుమారు 18 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే వారు. అయితే, ఇప్పుడది 12 గంటల నుంచి 16 గంటల్లోపే పరిమితం కావడం, మరోవైపు సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండడం సాగుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కరెంట్ ఇస్తుండడంతో నిద్ర కరువవుతున్నదని చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

### - ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు



**హైదరాబాద్,మార్చి31:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్‌ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.




# కావ్య మారన్‌కు పోటీగా అనన్యా బిర్లా

ఐపీఎల్ లో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. ప్రముఖ ప్లేయర్లతో పాటుగా ఫ్రాంచైజీ ఓనర్లు అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదిస్తున్నారు. ఇప్పటి వరకు ఐపీఎల్ లో కావ్య మారన్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. కావ్య మ్యాచ్ వేళ ఇచ్చే ఎక్స్ ప్రెషన్స్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటాయి. ఇప్పుడు కావ్యకు పోటీగా ఆర్సీబీ సొంతం చేసుకున్న అనన్యా బిర్లా క్రికెట్ వ్యాపారంలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్నారు. దీంతో, ఇప్పుడు కావ్య వర్సెస్ అనన్య పోరు మొదలైంది. ఎవరి ఆస్తులు ఎంత.. ఎవరి వ్యాపారం ఏంటి..సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కు ఐపీఎల్ లో మంచి క్రేజ్ ఉంది. కొన్నేళ్లుగా ఐపీఎల్ లో మోస్ట్ పాపులర్ లేడీ ఓనర్‌గా ఆమె కొనసాగుతున్నారు. వేలంలో ..గ్రౌండ్‌లో టీమ్ గెలిచిన సమయంలో ఇచ్చే చిరునవ్వుకు ఫిదా కావాల్సిందే. కాగా, తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్యా బిర్లా ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌లో చేరడం లీగ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఆదిత్య బిర్లా గ్రూప్ ఏకంగా రూ. 16,706 కోట్లతో ఈ జట్టును దక్కించుకోవడంతో అనన్య ఇప్పుడు ఆర్‌సీబీకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు.నెటిజన్లు ఆమెను 'నేషనల్ క్రష్' అని, ఆర్‌సీబీకి దొరికిన 'లక్కీ చార్మ్' అంటూ పోస్టింగ్స్ చేస్తున్నారు. ఆర్‌సీబీ వర్సెస్ ఎస్‌ఆర్‌హెచ్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆట కంటే కూడా అనన్య, కావ్యల మీదనే కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. సోషల్ మీడియా వేదికగా ఇద్దరి మద్దతు దారులు తమ అనుకూల పోస్టింగ్స్ తో చెలరేగారు. ఇక.. అనన్యా బిర్లా వ్యాపారవేత్త తో పాటుగా ఇంటర్నేషనల్ పాప్ సింగర్. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ లో చదువుకున్న ఆమె, 17 ఏళ్ల వయసులోనే 'స్వతంత్ర మైక్రోఫిన్' సంస్థను స్థాపించి సక్సెస్ అయ్యారు. సంగీత రంగంలోనూ పట్టు ఉంది. డబ్బు పరంగా చూస్తే అనన్యా బిర్లా, కావ్య మారన్ కంటే చాలా ముందున్నారు. బిర్లా కుటుంబానికి సుమారు 19.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉంటే, మారన్ కుటుంబానికి 2.57 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి.



# బిగ్‌బాస్ బ్యూటీతో మహమ్మద్ సిరాజ్ డేటింగ్..?

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్.. బిగ్ బాస్ ఫేమ్ మహిరా శర్మతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరూ ఒకే కాఫీ షాప్‌లో కలిసి కనిపించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ కాఫీ షాప్ నుంచి ఈ ఇద్దరూ విడివిడిగా బయటకు వచ్చినప్పటికీ, ఒకే సమయంలో అక్కడే ఉండటంతో సందేహాలు మొదలయ్యాయి. వీరిద్దరూ కలిసి క్వాలిటీ టైమ్ గడిపారని, ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.అయితే ఈ డేటింగ్ వార్తలపై మహమ్మద్ సిరాజ్, మహిరా శర్మ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగని ఖండించను లేదు. సిరాజ్, మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నారని వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. 2024 చివర్లోనే ఈ ప్రచారం మొదలైంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒకరినొకరు ఫాలో అవ్వడం, ఫొటోలకు లైక్ చేసుకోవడంతో ఈ పుకార్లు మొదలయ్యాయి. గతేడాది ఈ డేటింగ్ వార్తలను సిరాజ్ ఖండించాడు. అవన్నీ అవాస్తవం, నిరాధారమైనవని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టాడు. ఆ వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించాడు. మహిరా కూడా ఈ పుకార్లను ఖండించింది. తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని, తన కెరీర్‌పై మాత్రమే ఫోకస్ పెట్టానని స్పష్టం చేసింది. కానీ ప్రతీ సెలెబ్రిటీ కపుల్ ఇలానే చెబుతుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతుండటంతో ఈ డేటింగ్ పుకార్లు మరోసారి తెరపైకి వచ్చాయి. పంజాబ్ కింగ్స్‌తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో గుజరాత్ టైటాన్స్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న సిరాజ్.. ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. జమ్మూ కశ్మీర్‌లో 1997లో పుట్టిన మహిరా శర్మ.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. సీరియల్స్‌తో యాక్టింగ్‌వైపు వచ్చింది. నాగిన్ 3 అనే సీరియల్‌లో 'చుర్చురి' పాత్రతో గుర్తింపు పొందింది. కుండలి భాగ్య, బేపనా ప్యార్ సీరియల్స్‌తో కూడా ఆమె పాపులారిటీని సొంతం చేసుకుంది. సల్మాన్ ఖాన్ హోస్ట్ చేసిన బిగ్ బాస్ హిందీ సీజన్ 13లో కంటెస్టెంట్‌గా పాల్గొని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ షోలో పరాస్ చాబ్రాతో ఆమె స్నేహం అప్పట్లో పెద్ద హాట్ టాపిక్ అయ్యింది. పంజాబీ ఇండస్ట్రీలో ఆమె ఒక టాప్ మోడల్.ముఖ్యంగా లెహంగా సాంగ్ ఆమెకు భారీ క్రేజ్ తెచ్చిపెట్టింది. ఈ పాట యూట్యూబ్‌లో 100 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. 'కడే హా కడే నా', 'లెంబర్గిన్ని' వంటి పంజాబీ సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. మహిరా శర్మకు ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతానికి ఆమె హిందీ వెబ్ సిరీస్‌లు , పంజాబీ సినిమా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

# షాహీన్ అఫ్రిదిపై భారీ జరిమానా

పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీ లాహోర్ ఖలందర్స్ తమ స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిదిపై భారీ జరిమానా విధించింది. భద్రతా నిబంధనలను ఉల్లంఘించి నలుగురు వ్యక్తులను జట్టు బస చేస్తున్న హోటల్ గదిలోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు ఆరోపణలు రావడంతో ఏకంగా రూ.10 లక్షలు (పాక్ కరెన్సీలో) ఫైన్ వేసింది. జట్టులో క్రమశిక్షణను కాపాడటం, జవాబుదారీతనాన్ని నిర్ధారించే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్రాంచైజీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. పంజాబ్ పోలీసులు పీఎస్‌ఎల్ సీఈఓ సల్మాన్ నసీర్ కు రాసిన లేఖలో అఫ్రిదితో పాటు ఆ జట్టు ఆటగాడు సికిందర్ రజాపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు న్యూస్18 ఇంగ్లీష్ పేర్కొంది. నలుగురు సందర్శకులను హోటల్ లోకి అనుమతించాలని వీరు కోరగా భద్రతా సిబ్బంది నిరాకరించారు.అయినా సరే వారు ఆ నలుగురిని గదిలోకి తీసుకెళ్లారని, దాదాపు మూడు గంటల పాటు అక్కడే ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన పీఎస్‌ఎల్ సీజన్ లో




లాహోర్ జట్టు పేలవ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించిన విషయం అందరికీ తెలిసిందే. వివాదాలు కూడా ఈ జట్టును వెంటాడుతున్నాయి.ఈ ఘటనపై లాహోర్ ఖలందర్స్ యాజమాన్యం స్పందిస్తూ, క్రమశిక్షణతో జవాబుదారీతనం ప్రదర్శించే ఉద్దేశంతోనే షాహీన్ షా అఫ్రిదిపై పది లక్షల రూపాయల జరిమానాను స్వచ్ఛందంగా విధించినట్లు వెల్లడించింది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కు పూర్తి వివరాలతో కూడిన వివరణను అధికారికంగా పంపినట్లు తెలియజేసింది. ఆటగాళ్లు, అధికారులు, ప్రేక్షకుల భద్రతను నిర్ధారించడంలో భద్రతా సిబ్బంది చేస్తున్న కృషిని ఫ్రాంచైజీ మనస్ఫూర్తిగా ప్రశంసించింది. నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించాలనే ఆలోచన ఆటగాళ్లకు లేదని, కేవలం ఒక చిన్న అపార్థం వల్లే ఈ సమస్య తలెత్తిందని ఫ్రాంచైజీ యాజమాన్యం వివరించింది. అయితే భద్రతా ప్రోటోకాల్స్ పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని వారు పునరుద్ఘాటించారు. మరోవైపు భద్రతా ఉల్లంఘన ఘటనకు తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని సికిందర్ రజా స్పష్టం చేశాడు.

# రాజకీయాల్లోకి టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 2026 మార్చి 31న భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్ సమక్షంలో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక బీజేపీకి అదనపు బలాన్నిచ్చింది. యువతను ఆకర్షించే వ్యూహాత్మక అడుగుగా పార్టీ భావిస్తోంది. లియాండర్ పేస్ ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ యువ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపుతారని బీజేపీ నమ్ముతోంది.లియాండర్ పేస్ 1973 జూన్ 17న కోల్‌కతాలో క్రీడా నేపథ్యమున్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్రామన్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హాకీ కాంస్యం సాధించగా, తల్లి జెన్నిఫర్ 1980 ఆసియా బాస్కెట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించారు. గత ఏడాది ఆయన తండ్రి కన్నుమూశారు.పేస్ 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండో మెలిగెనిని ఓడించి కాంస్యం గెలిచారు. వ్యక్తిగత ఒలింపిక్ పతకం సాధించిన కేడీ జాదవ్ తర్వాత తొలి భారతీయుడు ఆయనే. ఆయనకు 1990 అర్జున, 1996 ఖేల్ రత్న, 2001 పద్మశ్రీ, 2014 పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. పురుషుల సింగిల్స్‌లో గ్రాండ్‌స్లామ్‌లు లేకున్నా డబుల్స్‌లో పేస్ చరిత్ర సృష్టించారు. పురుషుల డబుల్స్‌లో మొత్తం ఎనిమిది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (2012 ఆస్ట్రేలియన్ ఓపెన్ సహా పలుమార్లు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్) కైవసం చేసుకున్నారు.

# వైభవ్ సూర్యవంశీని భారత జట్టులోకి తీసుకోవద్దు..

**● అశ్విన్ సంచలన వ్యాఖ్యలు.!**



చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసిన వైభవ్ ఆటతీరుకు అందరూ ఫిదా అయ్యారు. ఈ ప్రదర్శన తర్వాత అతడిని జాతీయ జట్టులోకి 'ఫాస్ట్ ట్రాక్' చేయాలని కొందరు నిపుణులు కోరుతున్నారు. అయితే, తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. వైభవ్‌పై ఇప్పుడే అంచనాల భారం వేయవద్దని సూచించాడు."అతనికి ఇప్పుడే లక్ష్యాలు నిర్దేశించకండి. అతను ఇంకా పిల్లాడే. ఒకవేళ ఎంఎస్ ధోనీ 44 ఏళ్ల వరకు ఆడితే, వైభవ్ 40 ఏళ్ల వరకు ఆడినా అతనికి ఇంకా రెండున్నర దశాబ్దాల క్రికెట్ కెరీర్ మిగిలి ఉంది. అతడిని ప్రశాంతంగా వదిలేయండి, సమయం వచ్చినప్పుడు అతనే తన సత్తాతో భారత జట్టులోకి వస్తాడు. అతను టీమ్ ఇండియాకు ఆడటంలో సందేహం లేదు, కానీ అంత తొందర ఎందుకు?" అని అశ్విన్ ప్రశ్నించాడు. తన మాజీ జట్టుపై వైభవ్ చేసిన దాడిని అశ్విన్ కొనియాడాడు. వైభవ్ బ్యాట్ స్పీడ్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని, అతని వద్ద ఉన్న ఆత్మవిశ్వాసం అసాధారణమని పేర్కొన్నాడు. 15 ఏళ్లు నిండిన కొద్ది రోజుల్లోనే, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది తన వయస్సును స్కోరు బోర్డుపై చూపించాడని చమత్కరించాడు. "వైభవ్ దాటికి సీఎస్‌కే బౌలర్ల వద్ద సమాధానం లేదు. మైదానంలో వారు పూర్తిగా డీలా పడిపోయారు. రాజస్థాన్ రాయల్స్ ఈ ప్రదర్శన ద్వారా తాము కూడా ఈ టోర్నీలో అత్యంత శక్తివంతమైన జట్టు అని చాటిచెప్పారు" అని అశ్విన్ విశ్లేషించాడు.

# రిటైర్‌మెంట్‌పై ఊహాగానాలకు మహ్మద్ షమీ చెక్

సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి టీమిండియాలోకి దారులన్నీ దాదాపు క్లోజ్ అయిన విషయం తెలిసిందే. వయసు ప్రభావం, ఫిట్‌నెస్ సమస్యలను కారణంగా చూపుతూ.. సెలెక్షన్ కమిటీ షమీ పేరును పరిగణలోకి తీసుకోవట్లేదు. దీంతో దేశవాళీలో సత్తా చాటుతున్నా.. షమీకి మాత్రం పిలుపురావడం లేదు. గతంలో టెస్టులు, వన్డేలు, టీ20 ఇలా మూడు ఫార్మాట్లలోనూ అదరగొట్టిన షమీని మళ్లీ టీమ్‌లోకి తీసుకోవాలని.. అతని అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని మాజీలు కూడా సూచించారు. షమీ తన చివరి వన్డే.. 2025 మార్చి 9న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడాడు. చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 2025 ఫిబ్రవరి 2న ముంబైలో ఇంగ్లాండ్‌పై ఆడాడు. ఇక టెస్టు క్రికెట్ ఆడి మూడేళ్లకుపైనే అయింది. ఈ నేపథ్యంలోనే షమీ రిటైర్‌మెంట్ విషయంపై క్లారిటీ ఇచ్చేశాడు.'ది శుభంకర్ మిశ్రా షో' మహ్మద్ షమీ మాట్లాడుతూ.. తాను అలసిపోయినప్పుడు క్రికెట్ వీడ్కోలు పలుకుతానని.. ప్రస్తుతానికి రిటైర్‌మెంట్ గురించి ఆలోచించడం లేదని స్పష్టం చేశాడు. రిటైర్‌మెంట్ ఆలోచన మనల్ని మరింత వెనక్కి లాగుతుందని.. ఆ ఆలోచన వస్తే అప్పటికే అలసిపోయారని అర్థమన్నారు. ఏ రోజు ఉదయాన్ని తాను నిద్రలేచిన తరువాత విసుగు పుడుతుందో..




అదే రోజు ఆటకు గుడ్ బై చెబుతానని అన్నాడు. బద్ధకం వచ్చినా.. విసుగు పుట్టినా.. అలసిపోయినా రిటైర్‌మెంట్ ప్రకటిస్తానని వెల్లడించాడు. ప్రస్తుతం తనకు బద్ధకం లేదని.. ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పుకొచ్చాడు షమీ. ఒక బౌలర్‌గా తాను వందశాతం తన బాధ్యతలు నెరవేరుస్తానని.. తనపై ఉంచిన అంచనాలకు అనుగుణంగా రాణిస్తానని అన్నాడు. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన షమీ.. ఈసారి లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. షమీపై ా=ం టీమ్ భారీ అంచనాలు పెట్టుకోగా.. ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఐపీఎల్ మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ టీమ్‌తో ట్రెడ్ డీల్ చేసుకుంది. లక్నో తరఫున దుమ్ములేపి.. టీమిండియా జెర్సీలో షమీని మళ్లీ చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# శర్వా 'బైకర్'కు సెన్సార్ పూర్తి...

## ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్



యంగ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హై-ఆక్టేన్ స్పోర్ట్స్ ఫ్యామిలీ డ్రామా 'బైకర్' విడుదలకు సిద్ధమైంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ బోర్డు నుంచి యూ/ఏ (ఖ/యూ) సర్టిఫికెట్ పొందింది. దీంతో సినిమా విడుదలకు అన్ని అడ్డంకులూ తొలగిపోయాయి. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.
ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించారు. తమిళనాడులో ఈ చిత్రాన్ని థింక్ స్టూడియోస్ విడుదల చేస్తోంది. "ఇక అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు" అనే క్యాప్షన్‌తో రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసి, విడుదల తేదీని ఖరారు చేసింది.
ఈ సినిమాలో సీనియర్ నటుడు రాజశేఖర్ 'బుల్లెట్' సునీల్ అనే కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోలో, భారత రేసర్లు ఓడిపోవడానికి పుట్టలేదని నిరూపించాలనే తపన ఉన్న మాజీ మోటోక్రాస్ రేసర్‌గా రాజశేఖర్ పాత్ర ఆకట్టుకుంది. ఆయన కెరీర్‌లో 18 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లు, 57 సౌత్ జోన్ టైటిల్స్ గెలిచినట్టు చూపించారు.
'బైకర్' చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. డేరింగ్ బైక్ రేసర్‌గా కనిపించడం కోసం శర్వానంద్ పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, జె. యువరాజ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. భారీ అంచనాల మధ్య ఈ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

# అందుకే వారిని పట్టించుకోవడం మానేశా

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన చిత్రం 'రాకాస'. మానస శర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నిహారిక తనపై వస్తున్న విమర్శలకు ఘాటుగా సమాధానమిచ్చారు.
నిర్మాతగా కెరీర్ ప్రారంభించినప్పటి నుండి తనపై ఎన్నో విమర్శలు వస్తున్నాయని నిహారిక ఆవేదన వ్యక్తం చేశారు. "నేను ఏం చేసినా తప్పు పట్టేవాళ్లు ఉంటూనే ఉంటారు. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో 11 మంది కొత్తవాళ్లను పరిచయం చేసినప్పుడు.. ఎందుకు ఇదంతా? తెలిసిన వాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' వంటి హై-వోల్టేజ్ వీఎఫ్ఎక్స్ సినిమా చేస్తుంటే... మళ్లీ చిన్న కథలే చేయొచ్చు కదా అని సలహాలు ఇస్తున్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉంటారు, అందుకే వారిని పట్టించుకోవడం మానేశాను" అని ఆమె తెలిపారు. నిర్మాతగా ప్రతి సినిమా తనకు ఒక పాఠమని, నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని నిహారిక తెలిపారు. "నాకు కొణిదెల కుటుంబం ఎంత ముఖ్యమో, నా 'పింక్ ఎలిఫెంట్' టీమ్ కూడా అంతే ముఖ్యం. నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను" అని ధీమా వ్యక్తం చేశారు.



# అందరినీ అలరించే కథ

ఒజి, శ్రీ సీతా రాముల కల్యా ణం చూత ము రారండి, అన్న య్య, ప్రేమ కోసం, శివ రామరాజు లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తున్నారు. విఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ లో వెంకట్ హీరోగా రూపొందుతున్న మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ 'హరుడు'. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. సమ్మర్ స్పెషల్ గా మే 8న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. "ఇది పూర్తిగా మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో వుంటాయి. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కథ. వెంకట్‌కి ఇది మంచి కమ్ బ్యాక్ మూవీ అవుతుంది"అని చిత్ర నిర్మాతలు తెలియజేశారు. ఈ చిత్రంలో హెబ్బాపటేల్, సలోని, నాటషా, అలీ, సుమన్,రవి వర్మ, సుభాశ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# అనుష్క 'కథనార్' ట్రైలర్ వచ్చేసింది..

## హాలీవుడ్ స్థాయిలో ఫాంటసీ హారర్ థ్రిల్లర్!

స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కథనార్' ట్రైలర్ విడుదలైంది. మలయాళంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ట్రైలర్, ప్రేక్షకులలో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. హాలీవుడ్ స్థాయి విజువల్స్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో విశేష స్పందన దక్కించుకుంటోంది.
రోజిన్ థామస్ దర్శకత్వంలో శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో జయసూర్య, ప్రభుదేవా, వినీత్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 13వ శతాబ్దం నాటి కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో అనుష్క పాత్ర ఎంతో గంభీరంగా, మిస్టరీతో కూడుకుని ఉన్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. పీరియాడిక్ సెట్టింగ్స్, వీఎఫ్ఎక్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.
'బాహుబలి' తర్వాత సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న అనుష్కకు ఈ సినిమా ఎంతో కీలకంగా మారింది. ఇటీవల ఆమె నటించిన 'ఘాటీ' ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో 'కథనార్' చిత్రంలో అనుష్క పోషిస్తున్న శక్తిమంతమైన పాత్ర ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తుందని అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఈ సినిమాతో స్వీటీ బలంగా కంబ్యాక్ ఇస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.






# సల్మాన్ సరసన నయన్..

## వంశీ పైడిపల్లి సినిమాలో అధికారిక ప్రకటన

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రంపై ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఖరారు చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్‌వీసీ) బ్యానర్‌పై అగ్ర నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది వారి 63వ చిత్రం ఈ ప్రాజెక్ట్‌లోకి నయనతారకు స్వాగతం పలకడం గౌరవంగా భావిస్తున్నామని, 'ది క్వీన్' అడుగుపెట్టిందని నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇప్పటికే నయనతార బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంలో నటించి భారీ బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. ఆ సినిమాతో ఉత్తరాది ప్రేక్షకులను సైతం మెప్పించిన ఆమె, ఇప్పుడు మరో అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్‌తో జతకట్టడం సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. తెలుగు దర్శకుడు, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ కలిసి చేస్తున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# పొరపాటున అలా మాట్లాడాను..

## 'పెద్ది' టీమ్‌కు ఎస్‌కేఎన్ క్షమాపణ





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా బృందానికి ప్రముఖ నిర్మాత ఎస్‌కేఎన్ బహిరంగంగా క్షమాపణలు తెలిపారు. 'పెద్ది' విడుదల వాయిదా పడిందంటూ తాను చేసిన వ్యాఖ్యలు పొరపాటని, వాటిని వెనక్కి తీసుకుంటున్నట్లు ఓ వీడియో ద్వారా స్పష్టం చేశారు.
అసలేం జరిగిందంటే.. ఎస్‌కేఎన్ తన సొంత నిర్మాణ సంస్థలో వస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా విడుదల తేదీని ప్రకటించే క్రమంలో నిన్న రాత్రి 'పెద్ది' గురించి మాట్లాడారు. ఏ పెద్ద సినిమా విడుదలయ్యే తేదీలో తమ చిత్రాన్ని తీసుకురావొద్దనే ఉద్దేశంతోనే తాను అలా వ్యాఖ్యానించానని, కానీ అది పొరపాటుగా దొర్లిందని వివరించారు.
ఈ సందర్భంగా 'పెద్ది' సినిమా గురించి ఆయన సానుకూలంగా మాట్లాడారు. ఆ చిత్రం అనుకున్న సమయానికే విడుదలై ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాత ఎస్‌కేఎన్ తాజా వివరణతో ఈ అంశంపై నెలకొన్న గందరగోళానికి తెరపడినట్లయింది.